కర్నూలు | నంద్యాల
వార్త
25 మే, 2024 శనివారం పేజీలు 4

# ఈవిఎం స్ట్రాంగ్ రూం వద్ద గట్టి బందోబస్తు



**- స్ట్రాంగ్‌రూంలను అకస్మిక తనిఖీచేసిన జిల్లా ఎస్పీ**

**నంద్యాల క్రైం, మే 24, ప్రభాతవార్త:**
ఆర్జీయం, శాంతిరాం ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంలను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో స్ట్రాంగ్‌రూం పరిసర ప్రాంతాల్లో పార్కింగ్, అనువైన ప్రదేశాలను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఏజెంట్లు మినహా ఇతరులు ఏవరు కూడ కౌంటింగ్ కేంద్రాల వద్దకు రాకూడదు. అనుమానస్పదంగా ఏవరైనా కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఫలితం వెలువడిన అనంతరం విజయోత్సవ ర్యాలీలు బానసంచా కాల్చుటకు ఎలాంటి అనుమతులు లేవని ప్రజలందరు వివాదాలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ప్రవీన్‌కుమార్, డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, రవీంధ్రనాద్‌రెడ్డి, సె ్పషల్ బ్రాంచ్ ఎస్బీ డిఎస్ ి సంతోష్‌కుమార్, సిఐలు వెంకటేశ్వర్‌రావు, మల్లప్ప, చంద్రబాబు, ఇస్మాయిల్, శివకుమార్‌రెడ్డి, దస్తగిరిబాబు, హనుమంతనాయక్‌లు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలకు.. 401 మంది విద్యార్థులు గైర్హాజరు..!

**- 10వ తరగతి పరీక్షలకు 3,333 మంది విద్యార్థులు గైర్హాజరు**

**నంద్యాల విద్య, మే 24, ప్రభాతవార్త:**
ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల్లో 401 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు ఆర్ఐఓ ఎస్ఎస్‌వి గురువయ్యశెట్టి, డివిఈఓ సునీతలు తెలిపారు. కర్నూలు జిల్లాలో మొదటి సంవత ్సరం అభ్యర్థులు 3,788మంది ధరఖాస్తు చేసుకోగా పరీక్షకు 3611 మంది హాజరయి 177 మంది గైర్హాజరయ్యారు. రెండవ సంవత ్సరం పరీక్షలకు 980 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవగా 897 మంది హాజరయ్యారు. 83 మంది గైర్హాజరయ్యారు. ఎటువంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో మొదటి సంవత ్సరం విద్యార్థులు 2,215 మంది ధరఖాస్తు చేసుకోగా 2,078 మంది హాజరయ్యారు. 134 మంది గైర్హాజరయ్యారు. రెండవ ఏడాది పరీక్షకు 89 మంది ధరఖాస్తు చేసుకోగా 7 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు డివిఈఓ తెలిపారు. పదవతరగతి పరీక్షలు కూడ శుక్రవారం ప్రారంభమయ్యాయి. కర్నూలు జిల్లాలో మొత్తం 4,231 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 1572 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి సామ్యూల్ తెలిపారు. ఈపరీక్షలను పర్యవేక్షించడానికి జిల్లాలో 15 ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు తనిఖీలు చేశారు. ఎటువంటి మాల్ ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదని డిఈఓ తెలిపారు. నంద్యాల జిల్లాలో 10వ తరగతి తెలుగు పరీక్షకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో 27 పరీక్షా కేంద్రాల్లో 2,968 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 1207 మంది పరీక్షకు హాజరయ్యారు. 1761 మంది విద్యార్థుల గైర్హాజరయ్యారు. హాజరయిన వారి సంఖ్య కంటే గైర్హాజరయిన వారి సంఖ్య ఎక్కువగా ఉండడం విశేషం. జిల్లా వ్యాప్తంగా మూడు ఫ్లయింగ్‌స్క్వాడ్ టీమ్‌లు 13 పరీక్షా కేంద్రాలను అకస్మీకంగా తనిఖీలు చేశారు. పరీక్షల్లో ఎలాంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదు కాలేదన్నారు.



# రుతు పవనాలు.. రైతు సాగుకు సోపానాలు..!

- విత్తు కోసం నాసిరకంతో పొత్తు వద్దు... నాణ్యతే విత్తుకు 'ప్రాణం'..
- రానున్న రుతు పవనాల సంకేతాలు..
- ఖరీఫ్‌కు సిద్ధమవుతున్న రైతన్న..
- జిల్లాకు సబ్సిడీ విత్తనాలు కేటాయింపు..
- విత్తు విషయంలో ఆర్భాటపు ప్రచారాలు నమ్మరాదంటున్న అధికారులు..
- ఆర్‌బికే కేంద్రాల్లో విత్తనాలు తీసుకోవాలని సూచనలు..



*కోసిగి, ప్రభాతవార్త :*

"ముందే వచ్చిన తొలకరి అనుకుంటే పొరపాటేమో అనుకునేరు..అయితే కొన్ని వాతావరణ మార్పుల వలన ఈ సారిముందు కురిసింది తొలకరి.. ఇక మే మాసం అంతా రైతన్న బిజీ అవ్వక తప్పదు.. దుక్కిదున్నేందుకు వర్షాల కారణంగా పని వెనకపడుతుందేమోనని భావిస్తున్నారు..రైతులకు సంతోషాన్ని ఇచ్చే నైరుతి రుతు పవనాలు ముందస్తు గానే వస్తున్నాయనే చెప్పవచ్చు..దీంతో విత్తన కంపెనీలతో ఎంవోయూల ఒప్పందాలు చేసుకున్న గత ప్రభుత్వం, రైతు భరోసా కేంద్రాల్లో విత్తనాలు సరఫరా చేయటానికి సిద్ధమయినట్లు సమాచారం.. రైతన్నలకు ప్రభుత్వం జోన్ల వారీగావిత్తనాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిసింది"..

• వివరాలు 2లో







# కానులిస్తే ఆగమేగాల మీద.. భవంతులకు అనుమతులా..!?

**: ఇవ్వనివారికి సలక్ష్యా కారణాలు**
**: నామ్సుకు విరుద్ధంగా కట్టడాలు**
**: టౌన్ ప్లానింగ్ అధికారుల లీలలు**

**నంద్యాల, మే 24,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల మున్సపాల్టిలో ఉన్న వారికి వెండికంచములో లేని వారికి అరటా కులో అనే రీతిలో కానులిస్తే చాలు నిబందనలు గాలికి వదిలి వేసి ఆగమే గాల మీద ఎంత ఎత్తులో కట్టడాలకైన అనుమతులు ఇట్టే వస్తున్నాయి. అదే లేనివాడు అఫీసు చుట్టు ప్రదక్షణలు చేసిన నెలల గడిచిన నిబందనలు చూపిస్తు అనుమతులు రావలనే ఆరో పనులు ఉన్నాయి. అయితే పైకము చెల్లిస్తే చాలు ప్రభుత్వం ఆదాయానికి గండికొట్టి ఇష్టము వచ్చిన రీతిలో అనుమతి ఆగమేగాల వస్తున్నాయి అలాంటిదే నంద్యా నడిబొడ్డున ఉన్న పద్యావతి నగరుబాలాజీ కాంప్లెక్సు, యన్‌జిలో కాలనీనూనెపల్లె రైతు నగరులో అక్రమంగా మున్సపల్ నామహ్సాకు విరుద్ధంగా భవంతులు వెలుస్తున్నాయనే అరోపనలు ఉన్నాయి. ఈ అక్రమ కట్టడాలకు మున్సపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి అనుమతులు ఇచ్చారో? పద్మావతి నగరులో అక్రమకట్టుతున్న భవనాలకు సెల్లార్స్ పర్మిషన్ గానీ బిల్డింగ్ ్సకు ఇరువైపులా సెట్ బాక్సు గాని లేకుండా పెద్ద పెద్ద భవంతులు కుడుతున్నా మున్సపల్ అధికారులు ఉందుకు వదిలేస్తున్నారనే అరోసనలు ఉన్నాయి. ఏదైన జరుగాని ప్రమాదము జరిగితే దానికి మూల్యం ఎవరు చెల్లిస్తారు?? బిల్డింగ్‌కు పరిమిషన్ ఇచ్చిన మున్సపల్ టౌన్ ప్లానింగ్ అధికారులా? లేక భవన నిర్మాణ యాజమాన్యమా. డబ్బులకు కక్కుర్థి పడి మున్సపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వీటిని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. డబ్బులు ఇవ్వక పోతే ఏదో ఒక చిన్న కారణం చూపి షాట్ ఫాల్‌లో పెట్టి భవన నిర్మాణదారులకు చుక్కలు చూపిస్తున్నారనే అరోపనలు వినిపిస్తు న్నాయి.ఈ భవన నిర్మాణ యాజమా నులకు నోటీసులు ఇచ ఇచ ఏమైనా చర్యలు తీసుకున్నారా? తీసుకుంటే అ అక్రమకట్టడాలను ఎందుకు నిలిపి వేయలేదు? ఇలాంటి కట్టడాలు నంద్యా ల పట్టణంలో కోకోల్లలుగా కనపబడు తున్నా మున్సపల్ టౌన ప్లాని ంగ్ అధికారులు చూసిచూడనట్లు ఎలా వ్యవహిరిస్తున్నారనే వాదనలు ఉన్నాయి.అక్రమ నిర్మాణ యజమానుల నుండి మున్సపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు లక్షల రూపాయలు ముదుపులు అందుతున్నాయని పట్టణంలో బహిరంగముగా గుస గుసులు వినిపిస్తున్నాయి. మున్సపల్ అధికారులకు డబ్బులు ఇస్తే ఎలాంటి భవనానికైనా అనుమతులు ఇస్తారనే వైనము పట్టణము చర్చ సాగుతోంది? అక్రమ కట్టడాలుపేదవారైతే మున్సపల్ అధికారులకు నామ్స్ గుర్తుకు వస్తాయి అదే ఉన్న వారు బలవంతులైతే బారీగా అమ్యామ్యాలు తీసుకుని చూసిచూడ నట్లు వదలి వేస్తున్నారనే విమర్శలు న్నాయి. నంద్యాల పట్టణంలో వెలస్తున్న అక్రమ కట్టడాలపూ జిల్లా కలెక్టరు సమగ్ర విచారణ తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతునాక్నరు. ఇటీవల అక్రమ కట్టడాలపై ఓ వ్యక్తి అర్ఐ యాక్ట్ ప్రకారము వివరణ కోరగా ఇంత వరకు ఎటువంటి సమాచారము ఇవ్వకుండా కుదరదుని చెబుతున్నారే అ వ్యక్తి వాపోయారు. ఇలాంటి అక్రమ కట్టడా లతో ప్రభుత్వాన్కిఇ బారీ గండి పడు తోందని అంటున్నారు. ఇలాంటి అక్రమ కట్టడాల గండి పడటమే కాకుండా సామాన్య ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదము ఉందని అంటున్నారు. గతంలో మున్సపాల్టి పరిదిలో అక్రమ కట్టడాలపై విజిలెన్సు అదాకారులు కొరడా వేసిన కూడా వారిలో మార్పు రాలేదని వాదనుల ఉన్నాయి? ఎందుకు వారిలో చలనము లేదు. వీరి వెనుక ఏదైన పెద్ద హస్తం ఉందా అనే అనుమానాలు ఇక్కడి ప్రజలు అనుకుంటున్నారు.

# ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు

**బనగానపల్లె, మే24, ప్రభాతవార్త:**
ఎన్నికల ఫలితాల రోజున ప్రజల ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ట్రైనీ డీఎస్పీ రఘువీర్ హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పలు వీధుల్లో డీఎస్పీ రఘువీర్‌తోపాటు సీఐ గంటా సుబ్బారావు, ఎస్ఐ రామిరెడ్డిలు బీఎస్ఎఫ్ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థుల గెలుపోటముల పై రెచ్చగొట్టే విధంగా మాట్లాడడంకాని, విద్వేషపూరితంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంకాని చేయకూడదని వారు అన్నారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలించేవారి పై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజల ప్రశాంత జీవనానికి ప్రతిఒక్కరు సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాట్ సర్క్యూట్ కెనరా బ్యాంకులో మంటలు..!



**నంద్యాల, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటరులో వద్ద ఉన్న కెనరా బ్యాంకులో విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి.శుక్రవారము ఉదయము బ్యాంకు ప్రారంభము కాక ముందే బ్యాంకులో ఉన్న ఎసి వల్ల విద్యుత్ షాట్ సర్క్యూట్ అయింది. ఈ ప్రమాదములో బ్యాంకు లో విలువైన వస్తువుల, డ్యాక్యుమెంట్లు ఫర్నీచరు.ఫైల్సు దగ్ధము అయ్యాయి.ఫైర్ స్టేషన్‌కు సమాచారము అందించడము సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

# ఎన్నికల సరళిపై కెఈ కృష్ణమూర్తితో.. సమీక్షించిన జిల్లా టిడిపి అధ్యక్షులు

**కర్నూలు న్యూసిటి, మే 24, ప్రభాతవార్త:**
మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల కూటమి జిల్లాలో మెజార్టీ స్థానాలు గెలువబో తున్నట్లు కర్నూలు టిడిపి జిల్లా నాయకులు అభిప్రాయం వెల్లడించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్, జిల్లా ప్రధానకార్యదర్శి అకేపోగు ప్రభాకర్‌లు శుక్రవారం జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, పోలిట్‌బ్యూరో సభ్యులు కెఈ కృష్ణమూర్తి, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్‌లను వారి నివాసంలో కలుసుకోవడం జరిగింది. ఈసంద ర ్భంగా వారు ఈ అంశాన్ని వెల్లడించారు. జిల్లాలో జరిగిన ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెరిగినందున కొత్తగా ఓటు హక్కు పొందిన వారు యువకులు, మహిళలు ఎక్కువగా ఓట్లు వేసినందున వైసీపీ కంటే తెలుగుదేశం పార్టీకి



గతం కంటే మెరుగైన ఫలితాలు రానున్నాయని ముఖ్యంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో సూపర్‌సిక్స్, బిసి చట్టం వంటి అంశాలు ప్రజలకు చేరువైనందున చంద్రబాబు నాయుడు మాట ఇస్తే నేరవేరుస్తారని అందుకే వారిని తిరిగి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గెలిపించుకోవాలని ప్రజలు ముందుకు వచా ్చరని జిల్లాలో టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలను కైవసం చేసుకోను న్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కే నాగేంద్ర, ఎస్‌కె బషీర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లలెక్కింపు సిబ్బంది మొదటి విడత ర్యాండమైజేషన్ పూర్తి



**నంద్యాల, మే 21,ప్రభాతవార్తప్రతినిధి:**
సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందికి సంబందించి మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు అయిన డాక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారము కలెక్టరేట్‌లోని అయన చాంబరులో జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమారరెడ్డితో కలిసి కౌంటింగు పర్సనల్స్ 1వ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. ఈసందర్భముగా అయయ మాట్లాడుతూ స్వార్వత్రి క ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబందించినబారత ఎన్నికల కమీషన్ సూచించిన ప్రత్యేక స్టాప్ట్ వేర్ ద్వారా కౌంటింగు సిబ్బంది 1వ ర్యాండమైజేషన్ ప్రక్రియ పర్తి చేశామన్నారు. కౌంటింగు సిబ్బందిని సిపియంఎస్ స్టాప్ట్ వేర్ అన్‌లైన్ ద్వారా అత్యంత పారదర్శికతతో మొదటి ర్యాడమైజేషన్ ప్రక్రియ చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో అళ్లగడ్డ,డోన్ అసెంబ్లీ నియోజక వర్గాల రిటిర్నింగ్ అదికారులతు మళ్లికార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి ఎన్ఐసి నుట్వర్క్ఇంజనీర్ నవీన్ కుమారుతదితరులు పాల్గొన్నారు.

# సొగసు చూడతరమా..!.

**: ఆకర్షణీయంగా రథోత్సవ అలంకారం**

**మిడుతూరు, మే24, ప్రభాతవార్త;**
రెడు కళ్లు చాలవు అంటారు. నిజమే ఏదైనా కన్నులకు కనువిందు చేసే అలంకారం కనిపించినప్పుడు దానిని గుర్తించాల్సి న అవసరం ఉంది. సొగసు చూడతరమా అంటే మునుపెన్నడూ లేనివిధంగా రథోత్సవ అలంకారం వేలాది మంది భక్తకోటిని ఆకర్షించింది. మండలకేంద్రమైన మిడుతూరు లో శ్రీదేవిభూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి తిరుణాల సందర్భంగా ఈనెల 23వ ఏదీన సాయంత్రం రథోత్సవ కార్యక్రమం కూడా జరిగింది. అయితే అందరి కళ్లు రథోత్సవం అలంకారంపైనే పడింది. చాలా వరకు భక్తులు రథోత్సవం అలంకారం చూసి ముగ్ధులయ్యారు. రథోత్సవంపై పూల అలంకారంతోపాటు ఇతర అలంకారాలు నిండుతనాన్ని గుర్తుకు చేశాయి. సాంప్రదాయబద్ధంగా ఆకులు, పూలు, ఇతర సామగ్రితో రథోత్సవం చాలా ఆకర్షణంగా ఉందని పలువురు భక్తులు కొనియాడారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో గతంలో కంటే భక్తులు పోటెత్తారు.





# రుతు పవనాలు.. రైతు సాగుకు సోపానాలు..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఏటా జూన్ మాసంలో వస్తున్న నైరుతి రుతుపవనాలు మే నెలలోనే వచ్చేశాయన్న సంకేతాలు ఇస్తున్న నేపథ్యంలో అన్నదాతలు దుక్కి దున్నేందుకు సిద్ధమవుతున్నారు.. ఇప్పటికీ కొన్నిచోట్ల పత్తి, మిర్చి సంబందించిన మండెలు పొలాల్లోనే ఉన్నప్పటికీ కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు దుక్కులు దున్నుతూ పొలం పనుల్లో పడ్డారు.... అయినప్పటికి అన్నదాతల ప్రయోజనాల నేపథ్యంలో ప్రభుత్వం విత్తనాలను సిద్ధం చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.. కాగా, అన్నదాతల 'జీవం' విత్తులోనే ఉంది.. మంచి వంగడం నాటితే మంచి ఫలితాలు వస్తాయి.. కానీ మార్కెట్‌లో భిన్నంగా జరుగుతోంది.. ఫలితంగా అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు..తొలికరి జల్లులు పడగానే విత్తనాల కోసం తాపత్రయం పడుతోన్న అన్నదాతలు వాటి నాణ్యత విషయంలో మాత్రం జాగ్రత్తలు పాటించలేకపోతున్నారన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది..ప్రభుత్వం రైతులకు సంబందించిన విత్తనాలను సిద్ధం చేసింది.. అనేక విత్తన కంపెనీలతో ఎంవోయూల ఒప్పందలు చేసుకున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు ఇవ్వటానికి సిద్ధమయింది.. ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ పంటల సాగు 6 లక్షల నుంచి 6.50 లక్షల హెక్టార్లలలో సాగయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయని వ్యవసాయశాఖాధికారుల అంచనాలు వేస్తున్నారు.. దాని ప్రకారంగా జిల్లాలో పత్తి 3.15 హెక్టార్లలలో సాగు చేస్తున్నట్లు అంచనా వేస్తున్నారు..కాగా భూమిని బట్టి విత్తనాలను వేస్తే మంచి ఫలితాలు ఆశాజనంగా ఉంటాయని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు..

**పలు రకాల వంగడాలను సిద్ధం చేసిన వ్యవసాయ పరిశోధనా కేంద్రం:**

భూమిని బట్టి పరిశోధనా కేంద్రాలు సుమారు 12 వంగడాలను సిద్ధం చేసినట్లు తెలుసో ్తంది.. అయితే ముఖ్యంగా వరి పంట విషయాన్ని పరిశీలన చేస్తే ఐదు వంగడాలను వ్యవసాయ పరిశోధన కేంద్రం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది..రాష్ట్ర వ్యాప్తంగా భూమిని పరిశీలన చేసిన ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా కేంద్రం వంగడాలను సిద్ధం చేసినట్లు సమాచారం..అన్ని ప్రాంతాలకు సంబందించిన వంగడాలను ఆయా ప్రాంతాలకు పంపించడానికి ప్రభుత్వం సిద్ధమయినట్లు తెలుస్తోంది..కాగా రైతులు మాత్రం ప్రధానంగా పత్తి, వేరుసెనగా, కంది, మొక్కజొన్న, వరి, మినుమ, ఉల్లి, మిరప, కొర్ర, జీలుగ, పిల్లిపెసర, తదితర ప్రధాన పంటలను సాగు చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది..అయితే విత్తు రైతుకు జీవంగా మారిందని చెప్పవచ్చు..

## నేడు సర్వసభ్య సమావేశం



**పత్తికొండ,మే 24,ప్రభాతవార్త**

నేడు మండల సర్వసభ్య సమావేశం జరుగనున్నట్లు మండల అభివృద్ధి అధికారి రామారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో నీటి సమస్య,పరిశుభ్రత,ఉపాధి కూలీ సమస్యలు పరిష్కరించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలన్నారు.

## ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**వెలుగోడు,మే 24,ప్రభాతవార్త:** శ్రీలక్షి ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సంధర్భంగా గతత నాలుగు రోజులుగా మండల కేంద్రమైన వెలుగోడులోని అయ్యపురెడ్డి నగర్‌లో వెలసిన శ్రీలక్ష్మిప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానం నందు తిరుమమ తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై మద్దయ్యస్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ముగింపు సంధర్భంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్తానిక దేవస్థానం వ్యవస్థాపకులు బళ్ళాని సత్యనారాయణ, తి.తి.ధి.హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ నిర్వాహకులు డా..మల్లు వేంకటరెడ్డి, భజనమండలి అధ్యక్షులు తెలలుగు నాగలక్ష్మమ్మ, జ్యోత్స్న,సాలమ్మ, అంజనమ్మ, రాజు, శివుడు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**నేడే ప్రథమ వార్షికోత్సవం :** శ్రీలక్ష్మిప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవం సంధర్భంగా ఉదయం సుదర్శన మహా మృత్యుంజయ హోమం, మహాబలి పూర్ణాహుతి, 108 కేజీల పులిహోరతో స్వామివారికి తిరుపావడ, సాయంత్రం అయిదు గంటలకు శ్రీనివాస కళ్యాణం తదనంతరం భక్తులందరికి మహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలిపారు. కవున భక్తులు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## జాబ్ కార్డ్ కలిగిన సన్న కారు రైతులు పండ్ల తోటల సాగును సద్వినియోగం చేసుకోండి

: ఉపాధి జాతీయ హామీ పథకంలో సంక్షేమ పథకాలతో ఉపాధి

: ఆత్మకూరు క్లస్టర్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడి అన్వర బేగం

: 16 రకాల పండ్ల తోటల సాగుకు రంగం సిద్ధం

: మూడు సంవత్సరాల పాటు వాటి ఖర్చులకు ఉపాధి నిధులు చెల్లిస్తాం

: నంద్యాల కర్నూల్ జిల్లాల ప్లాంటేషన్ మేనేజర్ నందకుమార్



**ఆత్మకూరు మే 24 ప్రభాతవార్త**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న సన్న కారు రైతులకు పండ్ల తోటల ద్వారా ఎంతో లబ్ధి చేకూర్చే విధంగా అవకాశాలు ఉన్నాయని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆత్మకూరు క్లస్టర్ ఏపీడి అన్వర బేగం, కర్నూలు నంద్యాల జిల్లాల ప్లాంటేషన్ మేనేజర్ నందకుమార్ లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో వెలుగోడు ,ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల టెక్నికల్ సిబ్బందికి అవగాహన కల్పించారు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగి ఉన్న చిన్న సన్న కారు రైతులకు 100% సబ్సిడీ అందించేందుకు అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు నంద్యాల జిల్లాలో 3400 ఎకరాలలో సాగు చేసేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారని అన్నారు. ఇదే తరహా లోనే కర్నూలు జిల్లాలో మరో 6300 ఎకరాలలో పండ్ల సాగు తోటలను ఏర్పాటు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేసుకున్నామని అన్నారు ఆత్మకూరు క్లస్టర్ పరిధిలో దాదాపు 7 మండలాలలో ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 16 రకాల పండ్ల మొక్కలను రైతులకు అందిస్తామని అన్నారు ఈ సాగులో రైతులకు ఆదాయాన్ని అందించే విధంగా మామిడి, చీని, జామ, సపోటా, చింత, దానిమ్మ ,అంజీర, యాపిల్ ,బేర్ ,గులాబీ, మల్లె ,మునగ ,డ్రాగన్ ఫ్రూట్స్ తో పాటు కొబ్బరి, తైవాన్ జామ ,వంటి పండ్ల మొక్కలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అందించేందుకు ముందున్నామని అన్నారు రైతులకు ఆసక్తి ఉన్నవారు జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో పట్టాదారు పాసుబుక్కు జాబ్ కార్డు తీసుకొని వెళితే వారి వివరాలను నమోదు చేస్తామని తెలియజేశారు. ఆత్మకూరు మండలంలో 300 ఎకరాలను గుర్తించామని అన్నారు మూడు ఏళ్ల పాటు ఈ పంటలకు సబ్సిడీ రైతుల ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు నీటి ఖర్చులు కూలీల ఖర్చులు తోపాటు ఇతర ఖర్చులను ఉపాధి కూలీల ద్వారా చెల్లిస్తామని వివరించారు మునగ, మల్లె ,గులాబీ, తోటలకు ఉద్యావన శాఖ కింద రెండు సంవత్సరాల పాటు ఈ మూడు పంటలకు ఉపాధి హామీ పథకం నిధులు కూలీల రూపంలో చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పాములపాడు కొత్తపల్లి మండలాల టెక్నికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సీడీ వేరుశనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఆస్పరి,మే 24,ప్రభాతవార్త :** రాష్ట ప్రభుత్వం 40శాతం సబ్సీడీతో అందించే వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి నరేంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో సర్పంచ్ శంకరమ్మ ఆద్వర్యంలో రైతుభరోసా కేంద్రం వద్ద వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఏఓ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం సకాలంలోనే 40శాతం సబ్సీడీతో విత్తనాలను పంపిణీ చేస్తుందన్నారు. వీటిని ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 111మంది రైతులకు గాను 101 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశామన్నారు. క్వింటం ధర రూ.9500లు ఉండగా 40శాతం సబ్సీడీ రూ.3800లు పోగా రైతులు కట్టాల్సింది రూ.5700లు అన్నారు. ఏ రైతుకైనా వేరుశనగ విత్తనాలు కావాలంటే రైతుభరోసా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఎరువుల కోసం కూడా రైతుభరోసా కేంద్రానికి వెళ్లి నమోదు చేయించుకుంటే ఎరువులు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవిఓ మనీషా,వైసిపి నాయకులు పులికొండ రంగన్న,నల్లన్న,రైతులు బసవరాజు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం అందజేత

**ఆదోనిలీగల్, మే24, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో నివాసముంటున్న భజన మండలి సంఘం అధ్యక్షులు భజన తిక్కన్న కొంతకాలంగా బాధపడుతూ గురువారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న 17వ వార్డు ఇన్‌చార్జి తాయన్న, కౌన్సిలర్ శాంతమ్మ ఆధ్వర్యంలో దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేశారు. అయితే విషయం తెలుసుకున్న అంబేద్కర్ సొసైటీ డైరెక్టర్ కుంకనూరు వీరేష్, కుంకనూరు వీరేష ఫ్యామిలీ తిక్కన్న దహన సంస్కారాలకు గానూ రూ.10 వేలు ఆర్థికసాయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సమాజసేవ చేయడంలో పరమాత్మం ఉంటుందని తెలిపారు. సామాజిక సేవలో తన ఫ్యామిలీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని కుంకనూరు వీరేష్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తిరిగిరాని లోకాలకు చేరిన తిక్కన్న దహన సంస్కారాలు ఘనంగా నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. రామకృష్ణ, బేల్దారి అంజి, నవీన్, నరేష్‌కుమార్, వీరయ్యలు తమవంతుగా సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, జయమ్మ, వెంకటేష్, మాలమహానాడు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

**కొత్తపల్లి, మే 24,ప్రభాతవార్త:**



విత్తన చట్టానికి వ్యతిరేకంగా ఎవరైన నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని మండల వ్యవసాయశాఖ అధికారి మహేష్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కొకె ్కరంచ మరియు నాగంపల్లి గ్రామంలోని విత్తన దుకాణాలను అకస్మిక తనిఖీలు చేశారు. తనిఖీలో భాగంగా విత్తన రిజిష్టర్లను బిల్ బుక్కులను, లైసెన్స్ పత్రాలను, విత్తోన విలువలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, అమ్మే విత్తనాలకు సరైన పత్రాలు ఉండాలని, నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, అలాగే కొన్న ప్రతి రైతుకు బిల్లు తప్పని సరిగా ఇవ్వాలని ఆయన తెలిపారు.

## చేతిరాత మెరుగుదల నైపుణ్యంపై శిక్షణా కార్యక్రమాలు



**బండిఆత్మకూరు, మే 24, ప్రభాతవార్తః**

విద్యార్థుల చేతిరాత నైపుణ్యం మెరుగుదల కోసం విద్యార్థులకు మండలంలోని ఏ కోడూరు గ్రామంలో మన్నెకుమార్ బాబు అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్వర్యంలో చేతిరాత మెరుగుదల నైపుణ్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు చేతిరాతపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి క్యాలిగ్రఫీ నిపుణురాలు, ఉపాధ్యాయురాలు గ్రేస్ గారిచే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి మొదటి రోజు 91 మంది విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు మన్నెకుమార్ బాబు మాట్లాడుతూ ఈనెల 25,26 తేదిల్లో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని 4వ తరగతిపైబడి నుండి విద్యార్థులు, గృహిణిలు కూడశిక్షణ పాల్గొనవచ్చన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. శిక్షణకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి అవసరమైన బుక్, పెన్ను, పెన్సిల్ అంబేద్కర్ కమిటీ వారు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు, గృహిణిలు, ప్రజలందరు ఉపయోగించుకోవాలన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

**ఆస్పరి,మే 24,ప్రభాతవార్త**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నా ప్రభుత్వం ఇప్పటివరకు విత్తన సరఫరా చేయడం లేదని సిపిఐ ఎంఎల్ లిబిరేషన్ ఆలూరు తాలుక కార్యదర్శి మునిస్వామి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో విత్తన సరఫరా చేయడం లేదని,బ్యాంకులో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతాంగానికి అన్ని రకాల విత్తనాలు 90శాతం సబ్సీడీపై అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు ప్రభుత్వం అందించాలన్నారు. రైతాంగానికి అవసరమైన విత్తనాలు మినుములు,పెసర,నువ్వులు,వేరుశనగ,వరి,కంది,ఆముదం,కొర్ర,కుసుముల పంటల విత్తనాలు సరఫరా చేయాలన్నారు. గత ఖరీఫ్,రబీ సొమ్ము రైతాంగానికి తక్షణమే అందించాలని అలాగే పంటల రుణాలు బ్యాంకులు సక్రమంగా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇది అందరికి తెలిసినదేనని రాబోయే కాలంలో పంట రుణాల శాతం తగ్గించి కేవలం బంగారు రుణాలు మాత్రమే ఇవ్వాలనే యోచనలో బ్యాంకులు చేస్తున్నాయని ఈ పరిస్థితుల్లో పెరుగుతున్న వ్యవసాయం ఖర్చులు దృష్టిలో ఉంచుకుని అప్ పెంచాలని రైతులు,కౌలు రైతుల రుణ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్టంలో ప్రభుత్వ విధానాల వల్ల గత ఏడాది సుమారు 30లక్షల ఎకరాలు పంటలు సాగు కాలేదని పంటల సాగు ఉత్పత్తి తగ్గితే ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుందని ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ పనులు చేపట్టే ముందు మట్టి నమూనాలు సేకరించి ఏ పంటలు వెయ్యాలో వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతన్నకి సూచనలు,సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, లక్ష్మన్న,ఆంజనేయ, రాముడు,మహానంది,సిద్దప్ప,ఎంకప్ప తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరాలయం, మహానంది..!



**నంద్యాల, మే 24,ప్రభాతవార్త ప్రతినిధి**

మహానంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, మహానంది మండలం లోని రెవెన్యూయేతర గ్రామం. ఇది మహానంది మండలానికి కేంద్రం.నల్లమల కొండలకు ఇది తూర్పున ఉంది. దాని చుట్టూ అడవులు ఉన్నాయి. మహానందికి 15 కిలోమీటర్ల పరిధిలో నవ నందులుగా పిలువబడే తొమ్మిది నంది పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నవ నందులలో మహానంది ఒకటి. ఇక్కడ ఒక ముఖ్య పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మహానందీశ్వర స్వామి ఆలయం ఉంది.ఇది మహా శివుడు మహానంది రూపంలో వెలసిన పుణ్యక్షేత్రం. శివుని గొప్ప ఉత్సవంగా పేరొందిన మహా శివరాత్రిని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, లేదా మార్చిలో ఘనంగా ఇక్కడ ఉత్సవం జరుగుతుంది.ఈ పురాతన ఆలయం సా.శ. 7 శతాబ్దం నాటిది. 10వ శతాబ్దపు పలకల శాసనాలు ప్రకారం ఈ దేవాలయం అనేక సార్లు మరమ్మత్తులు జరిగినట్లుగా, పునర్నిర్మించబడినట్లు తెలుపుతున్నాయి.

**మహానందీశ్వరాలయం, మహానంది :**

ఇక్కడ గల స్వామి మహానందీశ్వరుడు, అమ్మ వారు కామేశ్వరీ దేవి. ఇక్కడి మహానందీశ్వర దేవాలయం 7వ శతాబ్దినాటిది. ఈ ఆలయ శిల్పశైలిని బట్టి ఇది బాదామి చాళుక్య చక్రవర్తి వినయాదిత్యుని పాలనాకాలం (680-696) నాటిదని అంచనా. ఇచ్చట గల శివలింగం ఎత్తుగా కాక కొంచెం తప్పటగ వుంటుంది. పుట్టలో గల స్వామివారికి ఆవు పాలు ఇస్తుండగా కోపించిన యజమాని ఆవుని కొట్టగా పుట్టలో గల స్వామివారిని ఆవు తొక్కుట వలన లింగం కొంచెం అణిగివుంటుందని కథనం. ఆవు గిట్ట గుర్తు లింగముపై వుంటుంది. ఇచ్చట శుద్ధ స్ఫటిక వర్ణంలో కనిపించే జలం జలజలా ప్రవహించే దృశ్యం మహానంది ప్రత్యేకత. ఈ పుష్కరిణిలు విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనాన్ని తెలియచేస్తుంది. ప్రధాన ఆలయానికి ఆలయ ముఖ ద్వారం గోపురానికి మధ్యలో ఉన్న పుష్కరిణి లోనికి స్వచ్ఛమైన నీరు సర్వ వేళలా గోముఖ శిలనుండి ధారావాహకంగా వస్తుంటుంది. ప్రధాన ఆలయంలోని లింగం క్రింద భూమిలో ఐదు నీటి ఊటలు ఉన్నాయి. లింగం క్రింద నుండి నీరు ఊరుతూ వుంటుంది. ఆ నీరు పుష్కరిణిలోనే బయటకు కనిపిస్తుంది. అందులోనికి వచ్చిన నీరు గోపురం ముందున్న రెండు గుండాల ద్వారా బయటకు పారుతుంది. ఈ నీరు బయటకు ప్రవహించే మార్గాల అమరిక వలన పుష్కరిణిలో నీరు ఎల్లప్పుడు ఒకే స్థాయిలో (1.7 మీటర్లు) నిర్మలంగా, పరిశుభ్రంగా ఉంటుంది. ఈ నీరు ఎంత స్వచ్ఛంగా వుంటుందంటే నీటిపై కదలిక లేకుంటే నీరున్నట్టే తెలియదు. ఇక్కడి శివలింగం కింది నుంచి ఏడాది పొడవునా ఒకేస్థాయిలో స్వచ్ఛమైన ఔషధ గుణాలున్న నీటి ప్రవాహం కొనసాగుతుంటుంది. వేసవిలో చల్లగా.. శీతాకాలంలో వెచ్చగా, వానాకాలంలోనూ మలినాల్లేకుండా తేటగా.. సూది సైతం స్పష్టంగా కనబడేస్థాయి స్వచ్ఛతతో ఉండటం ఈ నీటి ప్రత్యేక లక్షణం! ఐదున్నర అడుగులు లోతున్నా క్రిందనున్న రూపాయి బిళ్ల చాల స్పష్టంగా కనబడుతుంది. ఆలయ ఆవరణంలో కొన్ని బావులున్నాయి. అన్నింటిలోను ఇలాంటి నీరే ఉంటుంది. ఈ నీటిని తీర్థంగా భక్తులు తీసుకెళతారు. ఈ మహానంది క్షేత్రంలో ఊరే నీరు సుమారు 3000 ఏకరాలకు సాగు నీరు అందజేస్తుంది.ఇచ్చట బ్రహ్మ, విష్ణు, రుద్ర గుండాలు (పుష్కరుణులు) ఉన్నాయి. మహా శివరాత్రి పుణ్యదినాన లింగోద్భవసమయలో అభిషేకం, కళ్యాణోత్సవం, రథోత్సవాలు జరుగుతాయి. కోదండరామాలయం, కామేశ్వరీదేవి ఆలయం ఇతర దర్శనీయ స్థలాలు. మహానందికి 18 కిలోమీటర్ల పరిధిలో తొమ్మిది నంది ఆలయాలు ఉన్నాయి. వీటన్నిటినీ కలిపి నవ నందులని పేరు.ఈ ఆలయంలో మరో ప్రత్యేకత ఉంది. అదేమంటే, గర్భాలయానికి ప్రక్కన ఒక శిలా మండపం ఉంది. అది నవీన కాలంలో చెక్కిన శిల్పాలు. ఆ శిలా స్థంబాలపై ఆ శిల్పి తల్లి తండ్రుల శిల్పాలు చెక్కి తల్లి దండ్రులపై తనకున్న భక్తిని చాటుకున్నాడు. అదే విధంగా స్థంబాలపై, గాంధీ మహాత్ముని ప్రతిమ, ఇందిరా గాంధి ప్రతిమ, జవహర్ లాల్ నెహ్రూ ప్రతిమలను చెక్కి తనకున్న దేశ భక్తిని చాటుకున్నాడు. ఈ క్షేత్రం 19వ శతాబ్ది తొలిభాగంలో కీకారణ్యంగా ఉండేది. 1830లో ఈ ప్రాంతానికి కాశీయాత్ర లో భాగంగా వచ్చిన యాత్రాచరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య తన కాశీయాత్రాచరిత్రలో భాగంగా ఆ వివరాలు వ్రాశారు. గుడి చుట్టూ సకలఫల వృక్షాలూ ఉండేవనీ, గుడి సమీపంలో ఒక గుడిసె కూడా ఉండేది కాదని అతని వ్రాతల వల్ల తెలుస్తుంది. అప్పట్లో అన్ని వస్తువులు బసవాపురం నుంచి తెచ్చుకోవాల్సి వచ్చేది. చివరకు నిప్పు దొరకడం కూడా ప్రయాసగానే ఉండేదని వ్రాశారు. రాత్రిపూట మనుష్యులు ఉండరనీ తెలిపారు. అర్చకునిగా తమిళుడు ఉండేవారనీ, వచ్చినవారు తామే శివునికి అభిషేకం చేసి పూజించేందుకు అంగీకరించేవారని తెలిపారు. అర్చకుడు ప్రతిదినం ఉదయం తొలి జాముకు వచ్చి ఆలయగర్భగుడి తెరిచేవారు. గోసాయిలు, బైరాగులు రెండు మూడు రోజులు ఆ స్థలంలోనే ఉండి పునశ్చరణ చేసేవారు. మొత్తానికి 1830ల నాటికి ఇది పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధమైనా సౌకర్యాలకు తీవ్రమైన ఇబ్బంది ఉండేది. నంద్యాల నుండి మహానందికి బస్సు సౌకర్యం ఉంది. గిద్దలూరు-నంద్యాల మార్గంలో ఉన్న గాజులపల్లె, ఇక్కడికి సమీప రైల్వే స్టేషను.







# శ్రీశైల మల్లిఖార్జుని విశిష్టత

శ్రీశైలక్షేత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం. నల్లమల అడవులలో కొండగుట్టలమధ్య గల ఈ శ్రీ మల్లికార్జునుని పవిత్ర క్షేత్రం. ద్వాదశ జ్యోతిర్లింగాలు లో ఒకటి. హరహర మహదేవ శంభో శంకరా అంటూ భక్తుల గొంతులతో మారుమ్రోగుతుంటుంది.



**చరిత్ర :** ఇక్ష్వాకులు, రెడ్డి రాజులు, చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి, పెమ్మసాని, విజయనగర లాంటి రాజులు ఎందరో సేవలు చేసిన మహాక్షేత్రం. పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు పూజలు చేసిన శ్రీమల్లికార్జునుని పవిత్రధామం. శ్రీశైల దేవస్థానమునకు రక్షణ కొరకు కొందరు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ఒక భాస్కర క్షేత్రము శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠాలలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది.

శాసనాధారాలు : శ్రీశైలం చరిత్రకు ఆధారాలుగా ఉన్న శాసనాల్లో మొదటిది సా.శ.6వ శతాబ్ది నాటిది. ఆరవ శతాబ్ది నాటి మైసూరులోని కదంబరాజుల తాల్గుండి శాసనంలో మొదటిసారి శ్రీశైలం పేరు కనిపిస్తోంది.

**సాహిత్యాధారాలు :** తెలుగు, తమిళ, కన్నడ గ్రంథాల్లో దీని ప్రశంస విస్తారంగా కనిపిస్తోంది. సా.శ. 6, 7 శాతాబ్దాల నాటి తమిళ శైవ గ్రంథం తేవరంలో అప్పర్, సుందర్, నమ్మందర్ అనే పేర్లున్న భక్తకవులు శ్రీశైలాన్ని గురించి గానం చేశారు. తిరుప్పాపురం (శ్రీపర్వతం) అని పేర్కొన్నారు. సా.శ.14వ శతాబ్దం నాటి శైవకవియైన పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రములో కరమొప్పు దక్షిణ కైలాసము అంటూ శ్రీశైలాన్ని కీర్తించారు. తెలుగు సాహిత్యంలో తొలి యాత్రాచరిత్రగా పేరొందిన కాశీయాత్ర చరిత్రలో శ్రీశైలం 1830ల నాడు ఎలా ఉందన్న వివరాలు దొరుకుతున్నాయి. 1830లో చెన్నపట్టణం నుంచి కాశీకి యాత్రగా వెళ్ళిన గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య ఆ ఏడాది జూన్ 16 నాటికి శ్రీశైలం చేరుకున్నారు. ఆయన వ్రాసిన దాని ప్రకారం 1830ల్లో ఈ ప్రాంతం కందనూరు నవాబు అధీనంలో ఉండేది. శ్రీశైలం కొండమీద వాసయోగ్యమైన పరిస్థితులు లేకపోవడమూ, క్రూరమృగాల భీతి ఉండడంతో ఈ ఆలయాల అర్చకులు, కందనూరు నవాబు తరఫున యాత్రికుల నుంచి హాశ్శీలు తీసుకునే ముసద్దీలు ఆత్మకూరు పట్టణంలో కాపురం ఉండేవారు. ఉత్సవాలకు వచ్చే సాధారణ భక్తులకు ఒక్కొక్కరికీ రూ.7, గుర్రానికి రూ.5, అభిషేకానికి రూ.3, వాహనోత్సవం చేయిస్తే ఉత్సవపు సెలవులు కాక రూ.43, దర్పణసేవోత్సవానికి రూ.3 ప్రకారం నవాబుకు చెల్లించాల్సివచ్చేది. శ్రీశైలానికి వెళ్ళే నాలుగు బాటల్లో ఆత్మకూరు బాట తప్ప మిగిలిన దారులు ఉత్సవాలు కాని సామాన్యమైన దినాల్లో వెళ్లేందుకు వీలే లేని స్థితిలో ఉండేవి. చెంచువాళ్ళ భయం, అడవి జంతువుల భయం విస్తరించివుండేది. చెంచువాళ్ళు ఆటవికులైనా అప్పట్లో చాలామంది దారినపోయే యాత్రికులను యాచించి తినే అలవాటు పడ్డారని వ్రాసుకున్నారు. ప్రతిరోజూపల్లకీసేవ జరిగేది. చైత్రమాసంలో భ్రమరాంబ అమ్మవారికి తామసపూజలు జరిగేవి. అర్చకులు ఒకరొకరు మార్చి మార్చి డ్యూటీలు చేసుకునేవారని ఉంది.

**స్థల పురాణం :** పూర్వం అరుణాసురుడు అనే రాక్షసుడు ఈ ప్రపంచాన్ని పరిపాలించేవాడు. అతను చాలా కాలం పాటు గాయత్రీ మత్రం జపిస్తూ బ్రహ్మ కోసం తపస్సు చేసి ద్విపాదాలచే, చతుష్పాదాలచే మరణం లేకుండా వరం పొందాడు. వరం ప్రభావంతో భయపడిన దేవతలు ఆదిశక్తిని ప్రార్థించారు. అమ్మవారు ప్రత్యక్షమయి అరుణాసురుడు తన భక్తుడని గాయత్రీ మంత్రం జపిస్తున్నంతవరకు అతనిని ఎవరూ ఏమీ చేయలేరని చెపుతుంది. తర్వాత దేవతలు పథకం ప్రకారం దేవతల గురువు అయిన బృహస్పతిని అరుణాసురుని దగ్గరికి పంపిస్తారు. అరుణాసురుడు దేవ గురువు బృహస్పతి రాక గురించి ఆశ్చర్యం వ్యక్త పరుచగా, బృహస్పతి అందుకు నమాధానంగా ఇద్దరం ఒకే అమ్మవారిని గాయత్రీ మంత్రంతో పూజ చేస్తున్నామని, కాబట్టి ఈరాకలో వింత ఏమి లేదని చెపుతాడు. అందుకు అరుణాసురుడు దేవతలు పూజ చేసే అమ్మవారిని నేను ఎందుకు పూజ చేయాలని అహంకరించి గాయత్రి మంత్రం జపాన్ని మానేస్తాడు. దానికి కోపించిన ఆదిశక్తి భ్రమర (తుమ్మెద) రూపం ధరించి అసంసాఖ్యకంగా భ్రమరాలని సృష్టిస్తుంది. ఆ భ్రమరాలు అరుణాసురుడిని అతని సైన్యాన్ని సంహరిస్తాయి. కృతయుగమున పుత్రార్థియై ఘోరతప మాచరించిన శిలాద మహర్షికి పరమేశ్వరానుగ్రహంబున జన్మించిన నందికేశ్వర, పర్వతనామ ధేయులగు కుమార రత్నములు తమతీర్వతపోగ్ని జ్వాలలచే త్రిలోకంబుల గడగడలాడించి పరమేశ్వరుని ప్రత్యక్షము గావించుకొనిరి. వారిలో నందీశ్వరుడు ప్రమథగణాధిపత్యమును, ఈశ్వర వాహనత్వమును వరములుగా బడెసెను. పర్వతుడు తాను పర్వతాకారముదాల్చుదునని, తన శిఖరముపై పరమేశ్వరుడు త్రిశత్కోటి దేవతలతో ప్రమధులతో సర్వతీర్థక్షేత్ర రాజములతో స్వయంభూ లింగరూపమున పార్వతీ సమేతుడై వెలయవలయునని, తన శిఖర దర్శన మాత్రంబుననే జనులకు ముక్తి నొసంగవలయునని వేడుకొనిన నాటినుండి శ్రీశైలము మహామహిమోపేతమై ప్రఖ్యాతిగాంచింది. శ్రీశైలమని పేరువచ్చుటకు గల కారణము–కృతయుగాంతమున గల 'సుమతి' నామధేయుడగు మునీంద్రుని పుత్రికామణియగు 'శ్రీ' తన ఉగ్రతపంబుచే ఈశుని మెప్పించి ' ఈ పర్వతమున ఎల్లకాలము నాపేరు ముందునిడి ప్రజలు పిలుచు నట్లు పరమేశుని వరమనుగ్రహింపమని ప్రార్థించి, సఫల మనోరథురాలైనప్పటి నుండి ఈ పర్వతము శ్రీ పర్వతమనియు, శ్రీశైలమనియు వ్యవహరింపబడింది.

స్వామికి మల్లికార్జున నామ ధేయము కలుగుటకు కారణం: శ్రీశైల సమీపమందలి మల్లికాపుర మహారాజగు చంద్రగుప్తుడు శత్రువిజేతయై, స్వదేశానికి ద్వాదశ వర్షానంతరము మేగుదెంచి, పరమేశ్వరానుగ్రహ సంజాతయు, అపురూప లావణ్య పుంజమును, తన పుత్రికా రత్నమును అగు చంద్రమతి గాంచి కామించెను. ఎవరెన్ని విధముల వలదని వారించు చున్నను వినక మోహ వివశతచే కామాంధుడై అనుచితముగా ప్రవర్తింప ఆమె తప్పించుకొని శ్రీశైలమునకేగి శివుని మల్లికా కుసుమంబుల బూజించి ప్రత్యక్షము గావించుకొనినది. కామ్మంధుడగు తన తండ్రిని శిక్షించి, మల్లికాపురమున దగ్ధమొనరింప వలసిన దనియు, తనకు దృఢమగు శివభక్తినొసగి సర్వజన భజనీయుడగు, అంబారూపంబు నొసగి మల్లికార్జునాఖ్యచే పరమేశ్వరుడు సుప్రసిద్ధుడు కావలెనని వరములు కోరినది. అది మొదలు మల్లికార్జునడు అను పేరుకలుగుట, చంద్రమతి భ్రమరకీటక న్యాయమున అంబా స్వరూపముగా భ్రమరాంబ నామమున సర్వలోక భజనీయుడగుట జరిగింది. పరమేశ్వర శాప దగ్ధమై మల్లికాపురము నిర్మూలన అగుటయు, చంద్రగుప్తుడు పచ్చబండై పాతాళ గంగలో బడుటచే ఆజలము పచ్చగా మారుటయు జరిగింది.

శ్రీశైలం మే 24, ప్రభాతవార్త :

# మద్యం దుకాణాల్లో కొనసాగిన డిజిటల్ ఫోన్ పే సేవలు..

## - లబోదిబోమన్న మందుబాబులు
## - ప్రభుత్వానికి తగ్గిన ఆదాయం...

**ఆదోనిలీగల్, మే24, ప్రభాతవార్త;** ప్రబుత్వానికి ప్రధాన ఆదాయ వనరుల్లో మద్యం వ్యాపారం ఒకటిగా ఉంది. కానీ ప్రభుత్వ నిబంధనల మేరకు గతంలో క్యాష్ అండ్ క్యారీ అన్న నానుడిలో మందుబాబులు తూలతూగే వారు. అందుకు భిన్నంగా ప్రభుత్వం మద్యం దుకాణాల్లో శుక్రవారం డిజిటల్ ఫోన్ పే సేవలు కొనసాగాయి. డబ్బులు ఇచ్చి మందు కొనుగోలు చేసి మందుబాబులు ఎంజాయ్ చేసేవారు. కానీ ప్రస్తుతం ఫోన్ పే సేవలు ప్రారంభించినందున ప్రభుత్వానికి ఆదాయం పూర్తిస్థాయిలో తగ్గిందని పేర్కొనవచ్చు. ఫోర్ బై సేవలు ప్రారంభమైనందున ఆదోని పట్టణంలోని ఎనిమిది ప్రభుత్వ మద్యం దుకాణల్లో వ్యాపారం పూర్తిగా పడిపోయిందని పేర్కొనవచ్చు. ఉదాహరణకు ఆదోని పట్టణంలో ఒక మద్యం దుకాణంలో ఒక్క రోజుకి దాదాపు రూ.2 లక్షలు వరకు ఆదాయం వచేచది. కానీ ఫోన్ పే సేవలు ప్రారంభమైనందున కేవలం ఒకరోజుకు రూ.80 వేలు మాత్రమే ఆదాయం వచ్చిందని మద్యం దుకాణాల్లో పనిచేసే వ్యక్తులు పేర్కొన్నారు. డబ్బులు ఇచ్చి మద్యం కొనే విధానంలో సామాన్యుడు మొదలుకొని ధనవంతుడు వరకు డబ్బులు ఇచ్చి ఎప్పటికప్పుడు మద్యం కొనేవారు. డిజిటల్ సేవలు ఆరంభమైనందున ఫోన్ పే ఉన్నవారు మాత్రమే మద్యం దుకాణాలకు వెళ్లి మందు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. దీంతో చదువురాని వారు ఫోన్ పే సేవలు లేనందున మద్యం దుకాణాలకు వచ్చి లబోదిబోమంటూ నిరాశతో వెనుదిరిగి అయ్యా బాబు అంటూ.. చదువుకున్న వారిని ఫోన్ పే చేయమని బ్రతిమాలుతున్న ఘటన ఆదోనిలో చోటు చేసుకుంది. ఇదేంటి పరిస్థితి అని ఉన్నతాధికారులను విచారించగా అబ్కారీ శాఖ విజయవాడ ఎండీ ఆదేశాల మేరకు ఈ ఫోనన్‌పే పద్ధతులు అమలు చేశరన్న విషయాలు వెల్లడయ్యాయి. ఒక్క ఆదోనిలోనే కాకుండా జిల్లావ్యాప్తంగా కూడా శుక్రవారం కూడా మద్యం దుకాణాల్లో ఫోనన్‌సేవలు కొనసాగాయి. ఒక దుకాణం ఒక్క రోజుకి దాదాపు రూ.2 లక్షలు వరకు వ్యాపారం అయ్యేదని, ఫోర్ బ్యాట్ సేవలు కొనసాగించినందున దాదాపు రూ.1.20 లక్షలు వరకు ఆదాయం తగ్గినట్లు విశ్వసనీయ సమాచారం. ఫోన్ పే సేవలు లేని ఆరు ఫోన్ పే ఉన్న వ్యక్తులను మద్యం దుకాణల ముందు బ్రతిమాలిన సంఘటన చోటు చేసుకుంది. ప్రతిరోజూ కా ్యష్ అండ్ క్యారీ ఉండేదని, దీంతో మందుబాబులు సంతోషపడేవారు. ఫోన్ పే సేవలతో ఎంతోమంది మందుబాబులు మద్యం దుకాణల దగ్గరకు వచ్చి నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వం స్పందించి ఫోన్‌పే ఉన్న వారితో ఫోనన్‌పే ద్వారా డబ్బులు తీసుకొని, ఫోన్ పే లేని వారితో క్యాష్ తీసుకోవాల్సిందిగా మందుబాబులు చర్చించుకుంటున్నారు. ఏమైనా ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# కురువ విద్యార్థులకు
# ప్రతిభ పురస్కారాలు..




**కోసిగి, మే 24, ప్రభాత వార్త :** 2023-24 విద్యా సంవత్సరంకు గానూ పదవ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో ఉత్తీర్ణులై అత్యధిక మార్కులు సాధించిన ఉమ్మడి జిల్లాలోని కురువ సామాజిక విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందిస్తున్నట్లు జిల్లా కురువసంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న శుక్రవారం తెలిపారు..తమ సంఘానికి చెందిన కురువ విద్యార్థులనుప్రోత్సాహించే సదుద్ధేశ్యంతో ఈ ప్రతిభ పురస్కారాలను అందించడం జరుగుతుందన్నారు..ఉమ్మడి కర్నూలు జిల్లాలోనిఅన్ని ప్రాంతాలకు చెందిన కురువ విద్యార్థినీ విద్యార్థులకు ఈ నెల 26వ తేది ఆదివారం కర్నూలులోని పెద్దపాడు వద్దనున్నరాజీవ్ గృహ కల్ప ఎదురుగా ఉన్న మోడల్ స్కూల్ సమీపంలోని శ్రీశ్రీ భీరప్పస్వామి దేవాలయం ఆవరణంలో 10 గంటలకు ఈ పురస్కారాలను అందించడం జరుగుతుందన్నారు.. కావున ఉమ్మడి జిల్లాలోని కురువ సామాజిక వర్గానికిచెందిన కమిటీ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు, కురువ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కురువ కార్పోరేషన డైరెక్టర్లు, కురువ సామాజిక వర్గం పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు..



# పత్తి విత్తనాలు తనిఖీ చేసిన ఏఓ

**నందికొట్కూరు,మే 24,ప్రభాతవార్త:** పట్టణంలో విత్తనాల దుకాణాలలో అమ్ముతున్న కాటన్ విత్తనాలను మండల వ్యవసాయశాఖ అధికారి పరిశీలించారు. గురువారం శాయిరాం సీడ్స్, పల్లవిసీడ్స్, పవన్ సీడ్స్ విశ్వంభర సీడ్స్, లలిత సీడ్స్ దుకాణాలలో విక్రయిస్తున్న పత్తి విత్తనాలలో హెచ్‌టి ఉందాలేదా అని పరీక్షించగా హెచ్‌టి కాటన్ నెగిటివ్ అనే రిజల్ట్ రావడం చేశామని అలాగే స్టాక్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఏఓ తెలిపారు.

# తెదేపా గెలవడం ఖాయం



**కొత్తపల్లి,మే 24,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయమని తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య తెలిపారు. శుక్రవారం ఆయన కొత్తపల్లి మండల కేంద్రంలో తెదేపా నాయకులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు తెదేపా మ్యానిఫెస్టోతో పార్టీకి జనాధరణ పెరిగిందని తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యావాదాలని వారికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ లింగస్వామిగౌడ్, జెడ్ వెంకటరెడ్డి, మోహన్, శ్రీనాథ్‌రెడ్డి, రఫీ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి ఈవీఎం లను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యంలో మాయని మచ్చ



**నందికొట్కూరు,మే 24,ప్రభాతవార్త:** మాచర్ల వైసిపి ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి పోలింగ్ బూతులలోకి వెళ్ళి ఈవీఎంలను ధ్వంసం చేయడం ఇది ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని నందికొట్కూరు నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి న్యాయవాది గాదె సుధీర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనలు చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయా అని ప్రతి ఓటరు ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సార్వత్రిక ఎన్నికల్లో అధికారులు,పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం నిజా నిజాలు దాచి పెట్టడానికి ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. సంఘటన జరిగిన వారం రోజులకు జిల్లా అధికార యంత్రాంగం గుర్తు తెలియని వ్యక్తులు ఈవీఎంలను ధ్వంసం చేయడం జరిగిందని ప్రిసిడింగ్ ఆఫీసర్ ద్వారా వైఫల్యం పూర్తిగా కనిపిస్తున్నదన్నారు. పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, శాంతిభద్రతలను కాపాడాల్సిన జిల్లా ఎస్పీ బాధ్యతారాహిత్యంగా వివరించడం సోచనీయమన్నారు. వైసిపి ఎమ్మెల్యేను కాపాడడానికి ప్రయత్నించినటు వంటి ప్రతి ఒక్క అధికారి భాధ్యత వహించాలన్నారు. తక్షణమమే ఎన్నికల కమీషన్ స్పంధించి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి పిన్నెల్లిని అనర్హుడుగా ప్రకటించాలని తిరిగి నియోజకవర్గంలో రీపోలింగ్ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# నేత్రాలు దానం



**బేతంచెర్ల, మే 24, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ముద్దవరం గ్రామానికి చెందిన ఎస్ రామయ్య (72) అనే వ్యక్తి నేత్రాలను కుటుంబ సభ్యులు శుక్రవారం దానం చేశారు. అనారోగ్యంతో రామయ్య మృతిచెందగా మండల వ్యవసాయ కార్యదర్శి రాంమోహన్ నేత్రదానంపై మృతుని భార్య లక్ష్మీదేవి కుమారులకు అవగాహన కల్పించడంతో నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇంటర్నేషనల్ ఐ బ్యాంకు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్సిట్యూట్‌కు చెందిన డా.కె గంగాధర్ మృతుని నుండి నేత్రాలను సేకరించారు. ఈకార్యక్రమంలో మృతుని కుమారుడు తిరుమలేష్, వెంకటేష్, రామాయమ్మ తదితరులున్నారు.

# పెద్దకడుబూరులో మేరీమాత ఉత్సవాలు



**పెద్దకడుబూరు,మే 24,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వెలసిన మేరీమాత ఉత్సవాలు స్థానిక ఆర్‌సిఎం చర్చి నందు ఫాదర్ సంజీవరావు ఆద్వర్యంలో క్రైస్తవ సోదరులు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం మేరీమాతను వాహనంపై కూర్చోబెట్టి క్రైస్తవ గీతాలతో స్థానిక ఆర్‌సిఎం చర్చి నుండి బస్టాండ్ వరకు ఊరేగింపుగా వందలాది మంది క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. అనంతరం చర్చి ఆవరణలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# అన్‌లైన్‌లో ఇంటర్ ప్రశ్నపత్రాల మూల్యాంకనం

**నంద్యాల విద్య, మే 24, ప్రభాతవార్తః** రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యియి. వీటిని దిద్దే ప్రక్రియ అన్‌లైన్‌లో నిర్వహించాలని ఇంటర్మీడియట్ విద్యామండలి బోర్డు కొత్తగా నిర్ణయించింది. ఈ విధానాన్ని ఈ ఏడాది అమలుచేయనుంది. ప్రస్తుత సప్లమెంటరీ పరీక్షల నుంచే ఈ విధానం ప్రారంభించనుంది. ఒక్కొక్క అధ్యాపకుడు తమకు ఇచ్చిన ఇంటర్మీడియట్ బోర్డు పంపిన 50 ఇంటర్ ప్రశ్నపత్రాల మూల్యాంకనాన్ని వారి వారి కళాశాలల్లో సిసి కెమెరాల పర్యవేక్షణలో పేపర్లు దిద్దాల్సి ఉంటుంది. వేరు వేరు ప్రాంతాలకు చెందిన అధ్యాపకులతో ఇద్దరితో ఒక్కొక్కరి పేపర్ మూల్యాంకనం చేస్తారు. అత్యధిక మార్కులు వచ్చిన వాటిని పరిగణలోకి తీసుకుంటారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కాబట్టి విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అంశం సరైందా కాదా అని విషయాన్ని బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ అధికారులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

# కాలుష్య కోరల్లో కుందూనది...
## - మృత్యువాత పడుతున్న మత్స్య సంపద




**నంద్యాల టెక్కె, మే 24, ప్రభాతవార్త:** కుందూనది కాలుష్య కోరల్లో చిక్కుకుందని దీంతో మత్స్యసంపద అంతా మృత్యువాత పడుతోందని బెస్త సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గగ్గెర వెంకటరమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బెస్త ఐక్యవేదిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిధిలోని కుందూనది నీరు 40గ్రామాల ప్రజలకు తాగునీటితో పాటు చేపలు ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కుందూనదిని నమ్ముకుని 40గ్రామాల ప్రజలు, 67మత్స్య సహకార సొసైటీలలో 37మత్స్య సహకార సొసైటీలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. కాని నేడు కాలుష్య కోరల్లో కుందూనది చిక్కుకుందని విషపూరిత వ్యర్థాలతో కుందూనది విషపూరితమై నిరుపయోగంగా మారే రోజులు దగ్గరలో ఉందన్న విషయం బెస్త సామాజిక వర్గం జీర్ణించుకోలేకపోతుందన్నారు. పరిశ్రమల కాలుష్యం, మున్సిపాలిటి కాలుష్యం మత్స్యకారుల పొట్ట కొడుతున్నాయని త్వరలో అధికారం చేపట్టనున్న ప్రభుత్వమైనా కుందూనదిని కాలుష్యరహితంగా ఉంచేలా చూడాలని, మృత్యసంపద పెరిగేందుకు చర్యలు తీసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తమ సామాజిక వర్గంతో పాటు ఇతర వర్గాలతో కలిసి ఉద్యమాలను చేపడుతామని వెంకటరమణయ్య హెచ్చరించారు. ఈసమావేశంలో పాణ్యం బెస్త సంఘం సొసైటీ సభ్యులు వైవీ.సుబ్బయ్య, అనకళ్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి



**బేతంచెర్ల,మే24,ప్రభాతవార్త:** పట్టణంలోని రైల్వేగేటు సమీపంలో శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వేహెడ్ కానిస్టేబుల్ ఖలీల్ తెలిపారు. చనిపోయిన వ్యక్తి శరీర భాగాలు చెల్లాచెదుర వ్వ డంతో కనీసం ముఖమైన గుర్తించేందుకు వీలులేకుండా ఉందని ఆయన తెలిపారు. దీని పై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తాగునీటి ఎద్దడిని తీర్చండి

**- నగర పంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు బైఠాయింపు**



**బేతంచెర్ల,మే24,ప్రభాతవార్త:** పట్టణంలో గత కొన్ని రోజులుగా తలెత్తిన తాగునీటి సమస్య రోజు రోజుకు తీవ్రమవుతుండడంతో శుక్రవారం దుర్గాపేట మహిళలు తాగునీటి సమస్యను పరిష్కరించాలని నగర పంచాయతీ కార్యాలయం వద్ద బైఠాయించారు. పట్టణంలోని పలు కాలనీల్లో కార్మికులుగా పనిచేసే వారి సంఖ్య అధికంగా ఉంది. నీటి కోసం రోజులు తరబడి వేచిచూసినా తాగునీరు సరఫరా కావడంలేదని పట్టణవాసులు వాపోతున్నారు. అరకొర ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసినా తమకు అందడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి తాగునీటి సరఫరా కొన్ని రోజులు చేసి ఆ తరువాత ఆపివేయడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నమన్నారు. ఓ పక్క జిల్లా ఉన్నతాధికారులు తాగునీటి సమస్యను తలెత్తనివ్వకుండా చర్యలు చేపట్టాలని స్థానిక అధికారులను ఆదేశిస్తున్నా వారు పెడచెవిన పెట్టి తమ గోడును పట్టించుకోవడంలేదని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస అవసరమైనా తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు.

## ఒక నిమిషం అలస్యమైనా పరీక్షకు అనుమతించరు

**నేడే డిప్యూటి ఎడ్యుకేషన్ అఫీసర్ పోస్టుల పరీక్షలు**



**నంద్యాల విద్య, మే 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏపీపీఎస్సి అధ్వర్యంలో డిప్యూటి ఎడ్యుకేషన్ అఫీసర్ పోస్టుల రాతపరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా రెవిన్యూ అధికారి ఏ పద్మజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో పరీక్షల నిర్వహణపై డిఆర్వో అధ్వర్యంలో కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. పరీక్షకు ఒక నిమిషం అలస్యమైనా పరీక్షా కేంద్రంలో అనుమతించబడరు. నంద్యాల జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. మున్సిపల్ టౌన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు, ఎన్‌జిఓ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ డిగ్రీ, మరియు పిజి కళాశాల యందు అయ్యలూరి మెట్ట వద్ద నున్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు ఈపరీక్షలు నిర్వహిస్తారు. ఈపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు జేసి రాహుల్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో కలెక్టరేట్ నందు కో-ఆర్డినేషన్ సమావేశం డిఆర్వో పద్మజ నిర్వహించారు. ఏపీపీఎస్సి సెక్షన్ అధికారులు, లైసెన్ అఫీసర్లు, పరీక్ష నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్‌లు, విద్యుత్, పోలీస్‌శాఖ సిబ్బందితో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పాల్గొన్నారు. పరీక్ష నిర్వహణకు పలు సూచనలు అందజేశారు. నిరంతర విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాల యందు తాగునీటి వసతి, ఆరోగ్య పరిరక్షణ వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అధికారులకు అదేశించారు. పరీక్షకు హాజరగు అభ్యర్థులు ఉదయం 7.30 నుంచి 8.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రానికి అనుమతించబడతారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తొందరగా చేరుకోవాలని అదేశించారు.

## రౌండ్ల వారిగా జాగ్రత్తంగా నమోదు చేయండి



**నంద్యాల, మే 24,ప్రభాతవార్తప్రతినిధి :** సాదారణ ఎన్నికలు 2024 కౌంటింగుకు సంబందించి ఎన్నికల పలితాల రౌండ్ల వారిగా ఓట్ల వివరాలు ఎప్పటికప్పుడు జాగ్రత్తంగా నమోదు చేయాలని జాయింట్ కలెక్టరు రాముల్‌కుమారరెడ్డి కౌంటింగు ప్రుఊ్యటరు సహాయలకులను అదేశించారు. శుక్రవారము కలెకర్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో సాదారణ ఎన్నికల 2024 కౌంటింగుకు సంబందించి అన్‌లైన్ ఎంట్రీ డాటా పైశిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ఈసందర్బముగా జేసి మాట్లాడుతూ పార్లమెంటు అసెంబ్లీ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపుకు సంబందించి రౌండ్ల వారి ఎన్నికల పలితాలు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్ నందు ఎన్నికల టీవి నందు తెలుసుకునెందుకు వీలుగా జాగ్రత్తగా నమోదుప చేయాలని కౌంటింగు కంప్యుటరు సహాయకులను అదేశించారు. ఈ డాటా ఎంట్రీ ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుటుందన్నారు. అదేవిదముగా డాటా ఎంట్రీ చేసే సమయంలో కంప్యుటరు సహాయకులు ఓట్ల లెక్కింపు వివరాలను అభ్యర్థులకు ఏ రౌండులో ఎన్నికల ఓట్లు వచ్చాయనే వివరాలను కూడా చాలా జాగ్రత్తగా నమోదు చేయాలిని శిక్షణ పొందుతున్న సిబ్బంది ఇకి సూచించారు. జిల్లా రెవెన్యు అదికారి పద్మజ మున్సుపల్ ఇంజనీరు మదుకుమారు అన్ని నియోజక వర్గాల కౌంటింగు కంప్యుటర్ సహాయకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై భద్రత ఎక్కడా..?

- గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు మితిమీరుతున్న ప్రమాదాలు
- అతిచిన్న వయస్సులోనే వాహనాలు నడుపుతూ మృత్యుఘోష
- కర్నూలు - గుంటూరు జాతీయ రహదారిపై ఏదోఒకచోట ప్రమాదాలు
- వాహనల రద్దీ అధికంగా పెరగడంతోనే ప్రమాదాలా
- ప్రాణాలతో కొట్టుమిటాడుతున్న యువత
- చీకటి జీవితాలోకి వెళ్తూన్న కుటుంబాలు




ఆత్మకూరు మే24,ప్రభాతవార్త: కుటుంబంతో కలసి జీవించాల్సిన సమయంలో ప్రమాదం రూపంలో ప్రాణాలను కోల్పోతున్నాము. అతి వేగం ప్రాణానికి ప్రమాదంగా ఉంటుందని ఒకవైపు అధికారులు చెబుతున్నప్పటికి ఆ మాటలను పెడచెవిన పెట్టుకోని ఇంటి నుంచి ద్విచక్ర వాహనాలపై బయలు దేరిన వ్యక్తి మళ్లీ తిరిగి ఇంటికి వస్తాడా అనే గ్యారెంటి లేకుండా పోయిందని చెప్పవచ్చు. నిత్యం వాహనాల రద్దీ మరో వైపు కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి విస్తీర్ణ పనులు జరగడంతో అత్యధికంగా పట్టణాలలోని ఊహించని విదంగా ప్రాణాలను యువత అధికంగా కోల్పోతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రోడ్డు ప్రమాదాలను అరికట్టే విదంగా ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించడంలో ఉన్నతాధికారులు విపలమైయారని చెప్పవచ్చు. గడిచిన మూడు నెలలో అత్యధికంగా ఆత్మకూరు చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలలో వాహనాలు ఎదురెదురుగా డికొని మృతి చెందిన సంఘటనలు అధికంగా ఉన్నాయి. గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు పట్టణ చివారులోని కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై ఆత్మకూరు నుంచి కరివేనకు వెళ్తూన్న ఇద్దరు ఆకాతాయిలు కరివేన ఉంచి ఆత్మకూరుకు వస్తున్న ఓ మండల సర్వేర్‌కు ఎదురెదురుగా బైక్‌లు డికొని ప్రాణ ప్రాయ పరిస్థితి తలెత్తిన సంఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం గాయాలైన వీరు కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రతి రోజు ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాల పరిధిలో ఏదో ఒక చోట తరుచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. వీటిన్నంటికి కారణాలు అతి చిన్న వయస్సులోనే వాహనాలను రోడ్డుపైకి తీసుకోని వచ్చి ఈ ప్రమాదాలు జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న కుటుంబాలు నేటికి చీకటి జీవితాలలో మగ్గుతున్నాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో రహదారులో ద్విచక్ర వాహనదారులు అతి వేగంగా ప్రయాణం కొనసాగించడమే ప్రాణాలకు పెన్నుముప్పుగా మారింది. ఈ ప్రమాదాలను అరికట్టేందుకు ఉన్నతాధికారులు వేగానికి తగ్గా మూల్యంను ఏర్పాటు చేస్తే తప్ప ద్విచక్ర వాహనదారులో మార్పు రాదని చెప్పవచ్చు. రోడ్డు ప్రమాదాలపై అధికారులు అవగాహన కల్పించిన్నప్పటికి నేటి యువతర పట్టించుకోకుండా చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. అత్యధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించే విదంగా ఉన న్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజానీకం కోరుతున్నారు.

# ఆస్పరిలో తాగునీటి సమస్యను పరిష్కరించండి





**ఆస్పరి,మే 24,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక శుద్ద బావి,ఎస్‌సి కాలనీల్లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిం చాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు కాలనీవాసులు మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో మాలమహానాడు ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిసె మహా నంది మాట్లాడుతూ గత 2నెలల నుంచి మా కాలనీల్లో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీటి సమస్యపై అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నాగనాథనహళ్లి స్కీం వాటర్‌ను పగిలిపోయిన పైప్‌లైన్‌కు మరమత్తులు చేసి సకాలంలో మంచినీటిని అందించి ఆస్పరిలో నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. నీటి సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి దశలవారిగా ఆందోళనలు చేపడతామని హె చ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పురుషోత్తం, వీరేష్ ,నరసప్ప, నాగేంద్ర, శివ, రామాంజనేయులు, బంగారి, మహానంది, లాలప్ప, మహిళలు సావిత్రమ్మ, రత్నమ్మ, రంగమ్మ, మునెమ్మ, ఈరమ్మ, లాలమ్మ, సుహాసిని, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏజెంట్లు గమనించాల్సిన అతిముఖ్యమైన అంశాలు...

**-ఫారం-17సిలో వున్న నంబరు....కంట్రోల్ యూనిట్‌లో ఉన్న నంబరు సరిపోవాలి**

**-ఈవిఎం మిషన్‌పై ఉన్న సీల్ చిరికిపోతే ఆర్‌ఓకు కంప్లయిట్ చేయాలి**



**నంద్యాల విద్య, మే 24, ప్రభాతవార్త:** ఎన్నికలు పూర్తి అయ్యాయి. జూన్ 4న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు ఎన్నికల ఫలితాలు వెల్లడించే సమయంలో అయా పార్టీ ఏజెంట్లు అనేక అంశాలను గమనించాల్సి ఉంటుంది. ఈవిఎంల కంటే ముందే పోస్టల్ బ్యాలెట్‌లను అందరి సమక్షంలో ఎన్నికల అధికారులు కౌంటింగ్ చేస్తారు. ఒక టెబుల్‌కు ఒక అధికారి ఇంచార్జీ ఉంటారు. పార్లమెంటుకు అసెంబ్లీకి వేర్వేరుగా కౌంటింగ్ నిర్వహిస్తారు. సుమారుగా 14 రౌండ్‌లలో కౌంటింగ్ పూర్తి అవుతుంది. పార్టీ ఏజెంట్లకు కౌంటింగ్‌లో జరిగే ప్రక్రియపై అవగాహన లేకపోతే అనేక సమస్యలు ఘర్షణలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. ఎన్నికల కౌంటింగ్‌కు వెళ్లె ముందే ఫారం-16సి ఎన్నికల రోజు పిఓ జారీచేసిన ఏజెంట్ల సంతకాలతో కూడిన ఫారంను తీసుకెళ్లాలి. ప్రతి పోలింగ్ కేంద్రం నందు ఫారం-17 సిలో ఉన్న కంట్రోల్ యూనిట్ నంబరు, మిషన్‌పై ఉన్న నంబరు ఫారం-17సిలో ఉన్న నంబరు ఒకటిగా ఉండాలి. నంబర్లు మ్యాచ్‌కాకపోతే కౌంటింగ్ అపీ ఆర్వోతో సంప్రదించాలి. ఫారం-17 సిలో కంట్రోల్ యూనిట్‌లో చూపిస్తున్న ఓట్ల సంఖ్య సమానంగా ఉండాలి. కొంత మంది పిఓలు సిఆర్‌సి (క్లోజ్ రిజల్ట్, క్లియర్) అర్థం కాకపోవడం వల్ల కొంత సమస్య వచ్చి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలోనే మాక్‌పోల్ జరిపి ఆ ఓట్లను క్లియర్ చేయకుండా వివిప్యాట్ల నుంచి తీసివేయకుండా అలాగే ఉంచడంతో కొంత సమస్య వస్తుంది ఆ సమస్యను ఆర్వో దృష్టికి తీసుకెళ్లాలని కంట్రోల్ యూనిట్‌పై ఉన్న అన్నిసీళ్ళను వాటి నంబర్లను సరిచూసుకోవాలని సీళ్లు చిరిగిపోయినా, కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు లేకపోయినా ఆర్వో దృష్టికి తీసుకెళ్లాలి. పోలింగ్ సమయంలో ఏదైనా పోలింగ్ కే ంద్రంలో సాంకేతిక కారణాలతో ఒకమిషన్ పనిచేయకపోతే మరో మిషన్ వాడి ఉంటే వాటి వివరాలు కూడ ఫారం-17 సిలో నమోదుచేసినవి సరిచూసుకోవాలి. అతిముఖ్యమైన అంశం ఏమిటంటే రిజల్ట్ బటన్‌నొక్కిన తరువాత ఆ నియోజకవర్గంలోని ఆ పోలింగ్ బూత్‌లో నోటాతో కలిపి పోటీచేస్తున్న అభ్యర్థుల వివరాలు నమోదు చేసుకోవాలి. కంట్రోల్ యూనిట్‌లో పోలింగ్ తేది, పోలింగ్ ప్రారంభ సమయం పోలింగ్ ముగింపు సమయం గంటలు, సెకండ్లతో సహా చూపిస్తుంది వాటిపై ప్రత్యేక నిఘా పెట్టి ఏజెంట్లు సరిచూసుకోవాల్సి ఉంది. ఈవిషయాలన్ని ఏజెంట్లు సంతృప్తి చెందితేనే ఆరౌండ్‌లో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అవుతుంది. అక్కడున్న ఎన్నికల అధికారులు పోలింగ్ ఏజెంట్లతో సంతకాలు తీసుకొని ఆర్వోకు ఫారంను సమర్పించాల్సి ఉంటుంది.

## గరుడ వాహనముపై విహరించిన పాండురంగస్వామి



**కోవెలకుంట్ల, మే 24,ప్రభాతవార్త :**

పట్టణ ప్రజల అరార్ధ్య దైవమైన పాండురంగ స్వామి శుక్రవారము గరుడవాహనపై విహరించారు. గత ఐదు రోజులుగా పాండురంగ స్వాఇమ బ్రహ్మోత్సవాలు జరుతున్నాయి. అందులో బాగంగా శుక్రవారము గరుడసేవ కావడముతో స్వామి గరుడ వాహనముపై ఊరేగించారు. దీనితో పాండురంగ స్వామి గరుడవాహనపై పట్టణ పురవీదుల గుండా విహరించారు.

## ఖరీఫ్ సీజన్‌కు రైతులను సంసిద్ధులను చేయండి

**- డోన్ ఏడీఏ అశోక్‌వర్ధన్ రెడ్డి**



**బేతంచెర్ల,మే24,ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతుండడంతో అన్ని రకాలుగా సలహాలు ఇస్తూ రైతులను పంట సాగు చేసుకునేందుకు సంసిద్ధులను చేయాలని డోన్ ఏడీఏ అశోక్‌వర్ధన్‌రెడ్డి వ్యవసాయశాఖ సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏవో కిరణ్ కుమార్ అధ్యక్షతన వ్యవసాయశాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రైతులకు సలహాలు ఇస్తూ అందుబాటులో ఉన్న వేరుశనగ, కంది విత్తనాలను మరియు ఎరువులను తెలియజేయాలని సూచించారు. అలాగే ఎప్పుడు రైతులకు అందుబాటులో ఉండి వారి కావాల్సిన సమాచారం అందించడంతోపాటు పంటలు సాగు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా తోడ్పడాలని ఆయన సూచించారు. ఏఈవోలు బెన్నీరాజు, ఎంపీఈవోలు, సెరికల్చర్, హార్టికల్చర్, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# హరినవాడలో కార్డన్ సెర్చ్



**నంద్యాల క్రైం, మే 24, ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు డిఎస్పీ రవీంధ్రనాధ్‌రెడ్డి సూచనలతో వన్‌టౌన్ సిఐ అధ్వర్యంలో హరిజనపేటలోని కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని సిఐ చలపతి తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత టపాసులు కాల్చడం, ఊరేగింపులు పూర్తిగా నిషేధం అన్నారు. అనుమతి లేకుండా ఎటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన తప్పవని హెచ్చరించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో రౌడీషిటర్లపై ప్రతే ్యక నిఘా ఉంచామని అంతేకాక బైండోవర్ కేసులు కూడ నమోదు చేశామన్నారు. ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు జూన్ 4 వరకు 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధానంగా టౌన్ పరిసర ప్రాంతాల్లో స్థానికేతరులు, అనుమానస్పద వ్యక్తులు కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం గొడవలు పడకుండా సామరస్యంగా కలిసిమెలిసి ఉండాలని ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ఉండాలన్నారు. ఏవరైనా శాంతిభద్రతలకు అశాంతి కలగజేస్తే చట్టం తీవ్రమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతిఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తు ఎన్నికల ఫలితాలు చూడాలని తెలిపారు.